
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక





ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 349 | ఆదివారం 9 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## ఎన్ని ఉన్నా ఆరోగ్యం లేకపోతే

# వ్యర్థం

- రాష్ట్రంలోని 5 కోట్ల మంది ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తామని వెల్లడి
- ఆరోగ్య రంగంలో ఏపీని ప్రపంచానికి రోల్ మోడల్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా
- అనారోగ్యమే అసలైన పేదరికం అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి
- శంకర ఫౌండేషన్ సేవలను కొనియాడిన సీఎం.. 30 లక్షల మందికి ఉచిత సర్జరీలు
- ఆస్తులు, అంతస్తులు, కార్లు ఉన్నా ఆరోగ్యమే కీలకం: సీఎం చంద్రబాబు నాయుడు
- పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే తన లక్ష్యం
- రాష్ట్రంలో చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరికీ వర్తించేలా 2, 50, 000 మందికి హెల్త్ ఇన్సూరెన్స్
- సంజీవని పథకం ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నాం



**శంకర ఐ కేర్ భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు**
**ఇంటి వద్దకే ప్రపంచస్థాయి వైద్యం అందించే 'సంజీవని' ప్రాజెక్టు ప్రకటన**


**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  గుంటూరు**

గుంటూరు జిల్లా పెదకాకాని వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'శంకర ఐ సూపర్ స్పెషాలిటీ కేంద్రాన్ని' ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవాళికి, ముఖ్యంగా పేదలకు శంకర ఐ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అద్భుతమని, అమోఘమని ప్రశంసించారు. అవసరమైన వారికి దృష్టిని ప్రసాదిస్తూ ఆ సంస్థ చేస్తున్న కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. స్వామీజీ సమక్షంలో ఈ సూపర్ స్పెషాలిటీ కేంద్రాన్ని ప్రారంభించటం తన అదృష్టంగా భావిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు తమిళనాడులో స్థాపించిన కంచి పీఠం.. ధర్మం, జ్ఞానం, సేవ అనే మూడు మూల సిద్ధాంతాలపై పనిచేస్తోందని ముఖ్యమంత్రి - మిగతా3లో









## అనంతలో ఘనంగా ముగిసిన రెవెన్యూ క్రీడలు

**పాల్గొన్న రెవిన్యూ మంత్రి ఆనగాని సత్యప్రసాద్ పయ్యావుల కేశవ్ సవితమ్మ మంచో ఫెర్రర్ కలెక్టర్ ఓ ఆనంద్ బొప్పరాజు వెంకటేశ్వర్లు**

**ప్రత్యేక ఆకర్షణగాఅంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారులు శ్రీకాంత్ సాకేత్**



**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 9**

అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహిస్తున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవముల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ , రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ , ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అంతర్జాతీయ బ్యాట్మింటన్ క్రీడాకారుడు కిడంబి శ్రీకాంత్, అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ గారు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ , జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, తదితరులు.. - మిగతా2లో






## 'ఓటు చోరీ'ని కప్పిపుచ్చేందుకే
# సర్ నిర్వహించారు

- 'మరిన్ని రాష్ట్రాల్లో..' మళ్లీ 'బాంబు' పేల్చిన రాహుల్
- అలాగే ఇది ఓటు చోరీని సంస్థాగతీకరించడానికి చేసిన ఒక ప్రయత్నం
- హర్యానాలో మాదిరిగానే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ లలో కూడా 'ఓట్ల దొంగతనం'
- కొన్ని రోజుల క్రితం తాను హర్యానాలో ఒక ప్రజెంటేషన్ ఇచ్చా




## 'ఒక్క ఛాన్స్'
# పొరపాటు వద్దు

- బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ పిలుపు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఎంతో అవసరమని వ్యాఖ్య
- ఏపీలో వైసీపీకి ఛాన్స్ ఇవ్వడంతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయని ఆరోపణ
- నితీశ్ కుమార్ పాలన కొనసాగాలని బీహార్ ప్రజలకు విజ్ఞప్తి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో బీహార్ పాత్ర కీలకమని వెల్లడి
- ఏపీలో జరిగిన దాన్ని దృష్టిలో ఉంచుకుని బిహార్ యువత మేల్కోవాలి

## ఫైరింగ్ అనుభవం ధ్యానంలా
# అనిపించింది



- నులకపేట ఫైరింగ్ రేంజిలో తుపాకీ పట్టిన పవన్ కల్యాణ్... గురి అదిరింది!
- తాడేపల్లి సమీపంలోని పోలీస్ ఫైరింగ్ రేంజ్‌కు పవన్
- అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న డిప్యూటీ సీఎం
- తన గ్లాక్ 0.45 పిస్టల్‌తో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసిన పవన్
- తాను నేషనల్ రైఫిల్ అసోసియేషన్ సభ్యుడినని వెల్లడి
- చెన్నైలో మద్రాస్ రైఫిల్ క్లబ్ సభ్యుడిగా ఉన్న రోజులు గుర్తుచేసుకున్నారు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**


ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాడేపల్లి సమీపంలోని నులకపేట వద్ద ఉన్న రాష్ట్ర పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి, ఫైరింగ్ విధానాలు, ఆయుధాల వినియోగం గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన వ్యక్తిగత గ్లాక్ 0.45 పిస్టల్‌తో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను పవన్ కళ్యాణ్ స్వయంగా పంచుకున్నారు. తాను జాతీయ రైఫిల్ అసోసియేషన్ సభ్యుడినని గుర్తుచేసుకున్నారు. "ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించాను. అక్కడ కొంతసేపు ప్రశాంతంగా నా గ్లాక్ 0.45 పిస్టల్‌తో కొన్ని రౌండ్లు ప్రాక్టీస్ చేశాను. ఆయుధాన్ని శుభ్రం చేశాను" అని తెలిపారు. ఈ అనుభవం - మిగతా3లో




## బీహార్ లో ముగిసిన రెండో
# విడత ఎన్నికల ప్రచారం

- నవంబర్ 11న రెండో దశ పోలింగ్, 14న ఫలితాల వెల్లడి
- తొలి దశలో విపక్షాలకు గట్టి షాక్ తగిలిందన్న ప్రధాని మోదీ
- విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు
- రాహుల్ గాంధీ పర్యటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎద్దేవా

# యాక్టివ్ పాలిటిక్స్‌లో ధర్మాన



**శ్రీకాకుళం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు యాక్టివ్ అయ్యారు. అయితే ఆయన ఓటమి నుంచి చేరుకోవడానికి ఏడాదికి పైగా పట్టింది. అయితే ఒకే ఒక షరతుతో ఆయన పార్టీలో యాక్టివ్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. సుదీర్ఘకాలం ఉమ్మడి ఏపీలో రాజకీయాలు చేశారు ధర్మాన ప్రసాదరావు. అయితే గత ఎన్నికల్లో ఒక సామాన్య సర్పంచి చేతిలో ఓడిపోయారు. అది మొదలు తీవ్ర నైరాస్యంలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు ఉన్నఫళంగా యాక్టివ్ అయ్యారు. దీంతో రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆది నుంచి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆయన భిన్న వైఖరి అనుసరిస్తూ వచ్చారు. ఒకానొక దశలో పార్టీకి దూరమవుతారని ప్రచారం నడిచింది. కానీ కూటమిలో ఆప్షన్ లేకపోవడంతోనే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారని తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలోనే ఏకధాటిగా 12 సంవత్సరాలపాటు మంత్రిగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు పైగా రెవెన్యూ లాంటి కీలక శాఖ బాధ్యతలను చూశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సమయంలో కాంగ్రెస్ మంత్రిగా ఉండేవారు. జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే 2014 లో గత్యంతరం లేని స్థితిలో ఆయన జగన్ చెంతకు వెళ్లారు. అయినా ఓటమి పలకరించింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న వేవ్ దృష్ట్యా చాలా యాక్టివ్ గా పని చేశారు. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో తనకు మంత్రి పదవి ఖాయమని అంచనా వేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. సోదరుడు కృష్ణదాస్కు ఇవ్వడంతో తీవ్ర మనస్థాపంతో మూడేళ్లపాటు గడిపారు. దీంతో విస్తరణలో ధర్మాన ప్రసాదరావు కు ఛాన్స్ ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే జగన్ విషయంలో విభిన్న వైఖరితో ఉన్న ధర్మాన మంత్రిగా తన మార్కు చూపించుకోలేకపోయారు. 2024 ఎన్నికల్లో ఓడిపోయేసరికి జగన్ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు రాలేదు కూడా. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయ్యారు ధర్మాన ప్రసాదరావు. అయితే ఈ యాక్టివ్ వెనుక కుమారుడు రామ్ మనోహర్ నాయుడు భవితవ్యం ఉన్నట్లు తేలుతోంది. 2024 ఎన్నికల్లోనే తన కుమారుడికి టిక్కెట్ ఇవ్వాలని కోరారు ధర్మాన ప్రసాదరావు. అందుకు జగన్ అంగీకరించలేదు. ఎన్నికల్లో ఓడిపోవడంతో శ్రీకాకుళం నియోజకవర్గంలో వైసిపి గెలుపు కష్టం అన్న ఆలోచనకు వచ్చారు. పార్టీ ఆవిర్భవించి మూడుసార్లు ఎన్నికలు జరిగితే ఒకసారి మాత్రమే గెలిచింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. 2024 ఎన్నికల్లో రికార్డు స్థాయిలో టిడిపి అభ్యర్థి 52,000 ఓట్ల తేడాతో గెలిచారు. అంటే ఏ స్థాయిలో ఇక్కడ తెలుగుదేశం అనుకూల వాతావరణం ఉందో గ్రహించారు ధర్మాన ప్రసాదరావు. అందుకే టిడిపి తో పాటు కూటమి పార్టీలో చేరేందుకు ప్రయత్నించారు. అది వర్కౌట్ కాకపోవడంతో వైసీపీలో కొనసాగుతున్నట్లు విశ్లేషణలు ఉన్నాయి.అయితే ధర్మాన ప్రసాదరావు విషయంలో పార్టీ హైకమాండ్ అల్టిమేట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. పార్టీలో కొనసాగుతారా? లేదా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకోమంటారా? అని గట్టిగానే కోరినట్లు తెలుస్తోంది. అప్పుడే ధర్మాన ప్రసాదరావు ఒక షరతు పెట్టినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు టికెట్ ఇస్తే పార్టీలో యాక్టివ్ అవుతానని ధర్మాన ప్రసాదరావు చెప్పినట్లు తెలుస్తోంది. అధినేత జగన్మోహన్ రెడ్డి అంగీకరించడంతోనే ధర్మాన యాక్టివ్ అయినట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# నోరెత్తితే నోటీస్ పంపించడమే కూటమి పాలన




**అనంతపురం:** నోరెత్తితో నోటీస్ పంపడం, ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం, నచ్చకపోతే పోలీసులతో కొట్టించడం.. పోలీసులను అడ్డం పెట్టుకుని కూటమి నాయకులు రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ప్రభుత్వం ఐదేళ్ల పాటు కొనసాగడం కష్టమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని.. కానీ 15 ఏళ్ల పాటు మేమే అధికారంలో ఉంటామని చెప్పుకునే చంద్రబాబు, పవన్.. పదే పదే ప్రజలను మోసం చేయడం సాధ్యం కాదనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సంపద ఆవిరైపోయిందని, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని కాగ్ చెప్పిన మాటలనే ఏడాదిగా వైయస్సార్సీపీ చెబుతూ వస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నెలనెలా రూ. 10 వేల కోట్లు అప్పులు చేస్తున్నారని, ఆ డబ్బంతా ఏమైందో చెప్పాలని సాకె శైలజానాథ్ డిమాండ్ చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగడం కష్టమే:**

గొప్పగా ఉన్నామని, అద్భుతంగా పాలన చేస్తున్నామని చంద్రబాబు ఎన్ని గొప్పలు చెప్పుకుంటున్నా కూటమి ప్రభుత్వ లోపాలు, పాలనా వైఫల్యాలు నిత్యం బయటపడుతూనే ఉన్నాయి. వాటి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్‌ని రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదు. ఏడాదిన్నర పాలన చూసిన తర్వాత ఈ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగడం కష్టమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారు. అందుకే మరో పదిహేనేళ్లు మేమే అధికారంలో ఉంటామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు ప్రచారం చేసుకుని ఆత్మ సంతృప్తి పొందుతున్నారు. ప్రభుత్వంపై నున్న వ్యతిరేకత కప్పిపుచ్చుకునేందుకు కూటమి నాయకులు చేయని ప్రయత్నం, తొక్కని అడ్డదారులు లేవు. పోలీస్ వ్యవస్థను విచ్చలవిడిగా వాడుకుని ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేవారిని, అన్యాయాలను ప్రశ్నించే వారి మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారు.

**కాదేదీ కేసుకు అనర్హం అన్నట్టుంది:**

కాదేదీ కేసులకు అనర్హం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కర్నూలు బస్సు ప్రమాదానికి వేళాపాలా లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపులు, వాటిలో ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్న నకిలీ మద్యమే కారణమై ఉండొచ్చన్న అనుమానం ప్రజల్లో ఉంది. దానిపై ప్రభుత్వం విచారణ జరిపి నిజానిజాలు నిగ్గుతేల్చాలని డిమాండ్ చేస్తే 27 మందిపై అక్రమ కేసులు పెట్టారు. ఇదే కేసులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీడియా వ్యవహారాలు చూసే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరికి కూడా నోటీసులిచ్చారు. నోరెత్తితే నోటీస్ పంపిస్తాం అన్నట్టుగా కూటమి పాలన సాగుతోంది. తండ్రి అంత్యక్రియలకు వచ్చిన ఎన్నారై భాస్కర్ రెడ్డిని పోలీసులే అత్యంత పాశవికంగా కొట్టడమే కాకుండా అతడిపైనా కేసులు పెట్టారు. నకిలీ మద్యం గురించి ప్రశ్నిస్తుంటే కొంతమంది పోలీసులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదు? నకిలీ మద్యం వ్యవహారంలో కీలక సూత్రధారులంతా టీడీపీ నాయకులేనని తేలిన తర్వాత కూడా ఇప్పటివరకు ఏ ఒక్కర్నీ అరెస్ట్ చేసిన పాపానపోలేదు. అద్దేపల్లి జనార్దన్ రావును మేనేజ్ చేసి ఆఫ్రికా నుంచి పిలిపించి జైలుకు పంపారు. ఆయన నుంచి తప్పుడు వాంగ్మూలం తీసుకుని మాజీ మంత్రి జోగి రమేశ్‌ను అరెస్ట్ చేశారు.

ప్రభుత్వానికి ఏ కష్టం వచ్చినా, టీడీపీ నాయకులు ఏ కేసులో ఇరుక్కున్నా దాన్ని డైవర్ట్ చేయడానికి వైయస్సార్సీపీ నాయకుల మీద తప్పుడు కేసులు బనాయించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ సీబీఐ విచారణకి డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు? నకిలీ మద్యం తయారీలో తన పాత్ర లేదని కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేసినా, సీబీఐ విచారణ కోరుతూ హైకోర్టును ఆశ్రయించినా మరుసటి రోజునే జోగి రమేశ్‌ను అరెస్ట్ చేశారంటే నిజాలు బయటకు రావడం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదని అర్థమైపోయింది. సీబీఐ విచారణలో నిజాలు బయటకొస్తే తెలుగుదేశం నాయకులు జైలుకెళ్లాల్సి ఉంటుందని, తీగలాగితే పెద్ద తలకాయల గుట్టు బయటకొస్తుందని భయపడిపోతున్నారు. అందుకే చంద్రబాబు తన ఆదేశాల ప్రకారం నడిచే సిట్ పేరుతో కేసును నీరుగార్చేస్తున్నాడు.

**గాడితప్పిన శాంతిభద్రతలు:**

మొంథా తుపాన్‌తో పంటలు తీవ్రంగా నష్టపోయి రైతులు అల్లాడుతుంటే చంద్రబాబు లండన్ వెళ్లిపోయాడు. మంత్రి నారా లోకేశ్ క్రికెట్ చూడటానికి ముంబై వెళ్లిపోయాడు. దీనిపైనా ప్రశ్నించకూడదు. సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెడుతుంటే కోర్టులు పోలీసులకు మొట్టికాయలు వేస్తుండటంతో చివరికి పోలీసులు దిగజారిపోయి గంజాయి కేసులు పెడుతున్నారు.

బాధితులకు అండగా నిలబడాల్సిన పోలీసులే బాధితులను వేధింపులకు గురిచేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. మహిళలకు, చిన్నారులకు రక్షణ లేదు. దోపిడీలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు ఎక్కువైపోయాయి. కానీ నేరస్తులకు శిక్షలు పడటం లేదు. ఏడుగుర్రాలపల్లెలో 14 ఏళ్ల బాలికపై ఏడాదిపాటు 16 మంది అత్యాచారం చేస్తే చర్యలుండవు. బాధితుల తరపున ప్రశ్నిస్తే వైయస్సార్సీపీ నాయకుల మీద తప్పుడు కేసులు మాత్రం పెడుతున్నారు.

**అప్పులు తెచ్చుకోవడమే సంపద సృష్టి అన్నట్టుంది:**

రాష్ట్రంలో చంద్రబాబు నియంత పాలన సాగిస్తున్నాడు. అడుగడుగునా మోసం, అబద్ధాలు,అప్పులు తప్ప ఏడాదిన్నర పాలన చూస్తే అభివృద్ధి ఆనవాళ్లు ఎక్కడా కనిపించడం లేదు. సంపద సృష్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనో రూ.2.27 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆరు నెలల్లో రూ.4570 కోట్లు బడ్జెట్ వ్యయం తక్కువ చేశారు. ప్రభుత్వ ఆదాయం 8.4 శాతం తగ్గిపోయింది. గతేడాదితో పోల్చితే రూ. 7900 కోట్ల ఆదాయం తగ్గింది. అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం 5.5 శాతం తగ్గిపోయింది. జీఎస్టీ ఆదాయం పడిపోయింది.

అప్పులు తెచ్చుకోవడమే సంపద సృష్టి అన్నట్టుగా ఉంది. రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ప్రజల వద్ద ఉన్న సంపద ఆవిరైపోయింది. చంద్రబాబు ఎప్పుడొచ్చినా ప్రజల ఆస్తులు తగ్గిపోతాయి. రాష్ట్రం అప్పులు పెరిగిపోతాయి. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. అప్పులు తెచ్చుకోవడం ఆపడం లేదు. అయినా నెలనెలా తెస్తున్న రూ.10 వేల కోట్ల అప్పులు ఏమైపోతున్నాయో తెలియడం లేదు. ఏపీ అప్పులపై వాస్తవాలు చెప్పిన కాగ్ పైన కూడా చంద్రబాబు కేసు పెడతారా? వైఎస్ జగన్ తీసుకొచ్చిన అదానీ డేటా సెంటర్‌కి పేరు మార్చి గూగుల్ సెంటర్ పేరుతో తండ్రీ కొడుకులు మార్కెటింగ్ చేసుకున్నారు. 25 వేల ఉద్యోగాలిచ్చేలా అదానీతో నాడు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ఒప్పందం చేసుకుంటే, గూగుల్ డేటా సెంటర్‌తో వచ్చే ప్రత్యక్ష ఉద్యోగాల గురించి మాత్రం వాస్తవాలు చెప్పలేకపోతున్నాడు. ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేసే దుర్మార్గ ఆలోచన చేశాడు చంద్రబాబు. పదే పదే ప్రజలను మోసం చేయడం సాధ్యంకాదని ఇప్పటికైనా గుర్తుంచుకుంటే మంచిది. రాజ్యాంగబద్ధంగా పాలన సాగించాలి. లేదంటే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరిస్తున్నా..

## కొలికపూడి తగ్గట్లే...

**విజయవాడ :** తెలుగుదేశంపార్టీలో ఇటీవల విభేదాలు వీధిన పడుతున్నాయి. వాటిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది నాయకత్వం. నిన్ననే టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుటకు వచ్చారు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. కొద్ది రోజుల కిందట ఈ ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిచిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారు. వేర్వేరుగా హాజరై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఇది జరిగిన తరువాత కూడా ఓ పరిణామం టిడిపి నాయకత్వానికి షాక్ ఇచ్చింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఓ కార్యక్రమంలో ఎంపీ కేసినేని చిన్నిని విస్మరించడం వివాదం కొనసాగుతుందే తప్ప.. ఫుల్ స్టాప్ పడలేదని అర్థం అవుతుంది.విజయవాడ ( ఎంపీగా గెలిచారు కేసినేని చిన్ని. అదే సమయంలో తిరువూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు కొలికపుడి శ్రీనివాసరావు. టిడిపిలో నెలకొన్న పరిణామాలతో ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు కేసినేని నాని. ఆయనకు ప్రత్యామ్నాయంగా ఆయన సోదరుడు చిన్నిని ప్రోత్సహించింది టిడిపి నాయకత్వం. నాని వైసీపీలో చేరి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగారు. చిన్ని టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. తన పార్లమెంట్ స్థానం పరిధిలోని తిరువూరు టిక్కెట్ను కొలికపూడి శ్రీనివాసరావుకు ఇవ్వాలని సిఫారసు చేశారు. ఇద్దరూ గెలిచారు. కానీ తరచూ తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు వివాదాస్పదంగా మారారు. సొంత పార్టీ శ్రేణులు సైతం ఆయనను వ్యతిరేకిస్తూ హై కమాండ్కు ఫిర్యాదు చేశాయి. ఈ తరుణంలో తిరువూరు సమన్వయ బాధ్యతలను కేసినేని చిన్నికి అప్పగించింది టిడిపి నాయకత్వం. అయితే తనను విస్మరించి మాజీమంత్రి జవహర్ ను తెరపైకి తెచ్చారని చిన్ని పై అనుమానం పెంచుకున్నారు శ్రీనివాసరావు. అప్పటినుంచి వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే కేవలం అక్కడ సమన్వయ బాధ్యతలను అప్పగిస్తే.. మరింత జఠిలం చేశారని ఎంపీ చిన్ని పై టిడిపి నాయకత్వం ఆగ్రహంగా ఉంది.కొద్ది రోజుల కిందట ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీ టికెట్ కోసం ఎంపీ చిన్ని తన వద్ద ఐదు కోట్లు డిమాండ్ చేశారని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అది మొదలు రచ్చ ప్రారంభం అయింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆ ఇద్దరూ టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారు. కొలికపూడికి ఇదే లాస్ట్ ఛాన్స్ అని ప్రచారం నడిచింది. అయితే క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరైన శ్రీనివాసరావు చంద్రబాబు పట్ల గౌరవ భావాన్ని ప్రకటించారు. ఆయన ఆదేశాల మేరకు నడుచుకుంటానని చెప్పుకొచ్చారు. దీంతో ఈ వివాదం ముగిసిందని అంతా భావించారు. కానీ లోకేష్ ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహించారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు ప్రజా దర్బార్ నిర్వహించకపోవడంపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు ప్రజా దర్బార్ నిర్వహించారు.

## ఎన్ని ఉన్నా ఆరోగ్యం లేకపోతే వ్యర్థం...

-మొదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. ఆనాటి నుంచి నేటి వరకు హిందూ ధర్మ పరిరక్షణకు కంచి పీఠం ఎంతో కృషి చేస్తోందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించిన విషయాన్ని ప్రస్తావించారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మే కంచి పీఠం, దేశవ్యాప్తంగా కంటి ఆసుపత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని అన్నారు. శంకర ఐ ఫౌండేషన్ సాధించిన విజయాలను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఐదు దశాబ్దాల ప్రస్థానంలో దేశంలోని 10 రాష్ట్రాల్లో 14 కంటి ఆసుపత్రులను నిర్మించి, విజయవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం సాధారణ విషయం కాదన్నారు. ఈ ఆసుపత్రుల్లో రోజుకు సగటున 750 ఉచిత కంటి ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిసి తాను ఆశ్చర్యపోయానని, ఇది మరే ఇతర సంస్థకు సాధ్యం కాని ప్రజా సేవ అని కొనియాడారు. కేవలం భారతదేశంలోనే కాకుండా నేపాల్, కాంబోడియా, నైజీరియా వంటి దేశాల్లోనూ సేవలందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. 'గిఫ్ట్ ఆఫ్ విజన్' అనే గ్రామీణ సేవా ప్రాజెక్ట్ కింద 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. నూతనంగా ప్రారంభించిన ఈ సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ బ్లాక్‌తో మన రాష్ట్రంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, దీని ద్వారా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా 'రెయిన్‌బో ప్రోగ్రామ్' ద్వారా చిన్నారుల కంటి ఆరోగ్యంపై దృష్టి సారించడాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ లక్ష్యాలను కూడా చంద్రబాబు వివరించారు. 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' నిర్మాణంలో భాగంగా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ' అనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. అనారోగ్యమే నిజమైన పేదరికం అని, అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రజారోగ్య సంరక్షణకు వినూత్న కార్యాచరణ అమలు చేస్తున్నామని, త్వరలోనే యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకురానున్నామని ప్రకటించారు. ప్రముఖ టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలను త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడటానికి శంకర ఐ హాస్పిటల్స్ వంటి సంస్థల సేవలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని అన్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, పేదలకు సేవ చేసే సంస్థలకు తమ సహకారం సంపూర్ణంగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో శంకర ఐ ఆస్పత్రి నిర్వహించే స్వర్ణోత్సవాల్లో తాను కూడా పాల్గొంటానని ఆయన ఆకాంక్షించారు.

## ఫైరింగ్ అనుభవం ధ్యానంలా అనిపించింది

-మొదటిపేజీ తరువాయి

తనకు ఎంతో ప్రశాంతతను ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. "ఈ అనుభవం నాకు ఒకరకమైన ధ్యానంలా అనిపించింది. చెన్నైలో ఉన్నప్పుడు మద్రాస్ రైఫిల్ క్లబ్‌లో సభ్యుడిగా ఉంటూ ప్రాక్టీస్ చేసిన పాత రోజులు గుర్తొచ్చాయి" అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ ఇలా ఫైరింగ్ రేంజ్‌ను సందర్శించడం, వ్యక్తిగతంగా ప్రాక్టీస్ చేయడం ఆసక్తిని రేకెత్తించింది. కాగా, పవన్ కళ్యాణ్ కాల్చిన కొన్ని రౌండ్లు 'బుల్స్ ఐ'కి అత్యంత సమీపంలో తాకడం విశేషం.

## అనంతలో ఘనంగా ముగిసిన రెవెన్యూ క్రీడలు





-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రవీంద్రరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీఓలు కేశవ నాయుడు, ఆనంద్ కుమార్, ఏబీవీఎస్బి శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, మల్లికార్జున రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జున, రమేష్ రెడ్డి, తిప్పేనాయక్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, మీడియా ఇంచార్జి మునివేలు, డిఎస్డీఓ మంజుల, రెవెన్యూ ఉద్యోగులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఒక్క ఛాన్స్' పొరపాటు వద్దు

**పట్నా:** బిహార్ అభివృద్ధి కోసం మరోసారి ఎన్డీయే కూటమిని గెలిపించాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిహార్ వెళ్లిన ఆయన.. పట్నాలో మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్ రాష్ట్ర అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే, అక్కడ మరోసారి ఎన్డీయే ప్రభుత్వానికే పట్టం కట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండే 'డబుల్ ఇంజిన్ సర్కార్'తోనే ఇది సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ ప్రచారానికి చివరి రోజైన ఆదివారం నాడు ఆయన పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం బీహార్ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని, ఇలాంటి కీలక సమయంలో ప్రభుత్వ మార్పు జరిగితే మొత్తం ప్రక్రియ గాడి తప్పుతుందని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ తప్పిదాన్ని ఆయన ఉదాహరణగా చూపించారు. "మా రాష్ట్రంలో 'ఒక్క ఛాన్స్ ఇవ్వండి' అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చింది. వారు పాలన చేపట్టిన తర్వాత అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. పెట్టుబడులు ఆగిపోయాయి. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని బీహార్ ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు. "బీహార్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చాలా అవసరం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కలిసి పనిచేస్తేనే బీహార్ కలలు సాకారమవుతాయి. ప్రస్తుతం అభివృద్ధి అనే విమానం రన్‌వేపై టేకాఫ్ కోసం సిద్ధంగా ఉంది. ఇది ఆగిపోవాల్సిన సమయం కాదు. అందుకే, మా కూటమికి ఐదోసారి అధికారం ఇవ్వండి. మేమంతా కలిసి రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి కాకముందు బీహార్‌లో 'జంగిల్ రాజ్' నడిచిందని లోకేశ్ గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చిన తర్వాతే రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. "నేను పాట్నాలోని పారిశ్రామికవేత్తలతో మాట్లాడాను. ఇక్కడి ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి పనులపై వారు ఎంతో సంతోషంగా ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌కు అత్యధిక నిధులు కేటాయించారు. ఆ తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. రెండు రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉండటం వల్లే ఇది సాధ్యమైంది" అని ఆయన వివరించారు. ప్రధానంగా మూడు కారణాల వల్ల బీహార్‌లో ఎన్డీయే గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు. నాయకత్వ పనితీరు, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, ప్రభుత్వాల కొనసాగింపు అనేవి రాష్ట్ర పురోగతికి కీలకమన్నారు.

# 9గంటల్లో 9999చీర బ్యాగుల పంపిణీ.. ప్రపంచ రికార్డ్





- నగరంలోని టవర్ క్లాక్ వద్ద బ్యాగ్ లు పంపిణీ చేసిన దగ్గుపాటి అశ్రిత
- ప్లాస్టిక్ రహిత అనంత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.. దగ్గుపాటి అశ్రిత పిలుపు
- 4నెలల్లో 51వేల బ్యాగులు పంపిణీ చేశాం.. డిస్కవరీ అనిల్
- ప్రజల సహకారం ఉంటేనే ప్లాస్టిక్ నిర్మూలించగలుగుతాం.. భవానీ రవికుమార్

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 9:** ప్లాస్టిక్ రహిత అనంత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని దగ్గుపాటి ఫౌండేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒకేరోజు ప్రపంచ రికార్డు సాధించేలా పదివేల చీర బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దగ్గుపాటి ఫౌండేషన్ తో పాటు అనంతపురం డిస్కవరీ, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టవర్ క్లాక్ వద్ద జరిగిన కార్యక్రమంలో దగ్గుపాటి అశ్రిత, డిస్కవరీ అనిల్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్ తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలకు ఉచితంగా చీర బ్యాగులు అందజేస్తూ ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా వ్యతిరేకించాలని కోరారు. ప్రజలు కూడా ఈ బ్యాగ్ లు తీసుకొని దగ్గుపాటి ఫౌండేషన్ చూపుతున్న చొరవను అభినందించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ఆశ్రిత మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎవరూ వాడవద్దని విజ్ఞప్తి చేశారు. మానవాళికి ప్లాస్టిక్ అన్నది ఒక ప్రమాదకారిగా మారిందని.. దీని నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. దగ్గుపాటి ఫౌండేషన్ తరపున తమవంతుగా ఒకే రోజులో 9 గంటల్లో 9999 బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 4గంటల్లోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారం లేకుండా ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యం కాదని.. ఇందుకోసం ప్రజల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనలో తమ వంతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. డిస్కవరీ అనిల్ మాట్లాడుతూ 4 నెలల క్రితం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. ఇప్పటికే 51 వేల బ్యాగులు అందజేసినట్లు తెలిపారు. ఇవాళ ఒక్కరోజే 140 మంది టైలర్లను ఏర్పాటు చేసి పదివేల బ్యాగులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంట్లో ఒక పాత చీర ఉంటుందని దానిని ఉపయోగించి ఇలాంటి బ్యాగులు తయారు చేసుకోవచ్చున్నారు. రానున్న రోజుల్లో ప్లాస్టిక్ రహిత కప్పులను కూడా తయారు చేస్తున్నట్లు చెప్పారు. స్వచంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజల సహకారం ఉంటేనే ప్లాస్టిక్ నిర్మూలించగలుగుతామన్నారు. ఇంటి నుంచి వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరు బ్యాగ్ తెచ్చుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అప్పుడే ప్లాస్టిక్ కవర్లు వాడకం తగ్గుతుందన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్ర వైపు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి ఫౌండేషన్ సభ్యులు బోయపాటి లావణ్య, కోనంకి స్నేహ, డిస్కవరీ అనంతపురం టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం, ప్రభుత్వం లక్ష్యం

- ఎంపీ కేశినేని శివనాథ్
- గొల్లపూడి ఏ.ఎం.సీలో రూ.1.50 కోట్లతో అంతర్గత రోడ్ల పనులకు శంకుస్థాపన
- ధాన్యం కొనుగోళ్ళ కేంద్రం ప్రారంభం
- ధాన్యాన్ని పరిశీలించిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యేలు బొండా ఉమా, వసంత కృష్ణప్రసాద్.





**అంకుశం ప్రతినిధి విజయవాడ నవంబర్ 9:** రైతుల సంక్షేమం, అభివృద్దే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.50 కోట్లతో అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం శంకుస్థాపన చేశారు. అలాగే గొల్లపూడి మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులు విక్రయానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. గొల్లపూడి యార్డ్ లో పలు అభివృద్ధి కార్యక్రమలు చేపట్టేందుకు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు లకు యార్డ్ చైర్మన్ నర్రా వాసు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ 2014-19 లో వ్యవసాయం మార్కెట్ యార్డ్ లు ఎంతో క్రియాశీలమైన పాత్ర పోషించాయన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ యార్డులు నిర్వీర్యం చేయటంతో పాటు, వీటికి ఎలాంటి అధికారులు లేకుండా చేసి మార్కెట్ యార్డ్ పరిస్థితులను దారుణంగా తయారు చేసిందన్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమిటీలను ఏర్పాటు చేసి, యార్డ్ ల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. గొల్లపూడి మార్కెట్ యార్డ్ కి వివిధ పనుల నిమిత్తం సూమారు పదికోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని, అందులో భాగంగా కోటి యాభైలక్షల రూపాయాలతో యార్డ్ లో పెండింగ్ లో వున్న అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన మార్కెట్ యార్డ్ గా గుర్తింపు పొందిన గొల్లపూడి మార్కెట్ యార్డ్ ను ప్రజలందరికీ ఉపయోగపడే విదంగా అందరితో కలిసి ముందుకు తీసుకువెళతామని తెలియజేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'రైతులు, ప్రజల బహిరంగ ప్రయోజనాల కోసం ఇక్కడ రూ.10.35 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మార్కెట్ యార్డుకు శాశ్వతంగా ఆదాయాన్ని సమకూర్చే దుకాణాల సముదాయం, రైతు బజారు కూడా నిర్మాణం పూర్తి కావచ్చునట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గొల్లపూడి ఏ.ఎం.సి ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోందన్నారు. దీనికి భూములు ఇచ్చిన గొల్లపూడి రైతుల త్యాగఫలం స్పూర్తిదాయకం అన్నారు. గొల్లపూడి ఏ.ఎం.సి కమిటీని అభినందించారు. కూటమి సర్కారు సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు బంధు ప్రభుత్వంగా నిలిచిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, రైతులు పాల్గొన్నారు.

# ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం

- ఎంపీ కేశినేని శివనాథ్
- మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు.,
- ఎంపీ కేశినేని శివనాథ్ ఇళయరాజాకు సన్మానం.





**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 9:** సినీ సంగీత సామ్రాజ్యానికి రారాజు ఇళయ రాజా విజయవాడలో కాన్సర్ట్ నిర్వహించినందుకు నగర ప్రజల తరుపున విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ బందర్ రోడ్డులోని జీఆర్టీ గ్రాండ్ హోటల్‌లో ఆదివారం మ్యూజిక్ మాస్ట్రో, రాజ్యసభ సభ్యుడు ఇళయరాజాను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇళయరాజాకు పుష్పగుచ్చం అందజేయటంతో పాటు , శాలువా కప్పి సన్మానించి కొండపల్లి బొమ్మ బహుకరించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. "ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం. ఆయన సంగీతం భావోద్వేగాల భాష. సంగీతం అంటే ఇళయరాజా... మెలోడీ అంటే రాజా గారు... భావం అంటే ఆయన సృష్టి. 'ఇళయరాజా' అనే పేరు వినగానే మనసు మోగే స్వరాల ప్రేరణా గాధ మన ముందుకొస్తుంది," అని పేర్కొన్నారు.

భారతీయ సంగీత చరిత్రలో అజరామరమైన స్వరకర్తగా ఇళయరాజా గుర్తింపు పొందారని ఎంపీ శివనాథ్ తెలిపారు. "ఇళయరాజా" గీతాలు తరతరాల మనసుల్లో మెలోడీ మంత్రాలుగా నిలిచిపోయాయి. ఆయన సృష్టి విశ్వవ్యాప్తమైందని, భారతీయ సంగీతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన లెజెండరీ కంపోజర్ ఇళయరాజాకి సంగీత ప్రపంచం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది," అని అన్నారు.
వెయ్యికి పైగా సినిమాలకు సంగీతం సమకూర్చిన సంగీత మాంత్రికుడు ఇళయరాజా ప్రతిభకు ప్రపంచం సాక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. ఇళయరాజా గారి వ్యక్తిత్వం, ఆయన సంగీతం రెండూ భారతీయ సంస్కృతికి సజీవ చిహ్నాలు, అని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో దగ్గుపాటి కుటుంబం

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి





**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 9:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో గడిపారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్లారు. అర్చకలు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సుబ్రమణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని శ్రీ మంజునాథస్వామి, పార్వతి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ పండితులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలోని గోశాలను

## అనంతలో 10న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 09** :అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈనెల 10వ తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

- అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ఈనెల 10వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :**

- ఈనెల 10వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగాలక్షబిల్వార్చన





**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 9:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం లక్ష బిల్వార్చన సేవ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 12 గంటల వరకు లక్ష బిల్వార్చన సేవ జరిగింది. ఇందులో లక్ష బిల్వ పత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం శ్రీ చంద్రశేఖర స్వామివారి ఉత్సవమూర్తులు పురవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నవంబరు 11న తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 9:** నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నవంబరు 11వ తేది మంగళవారం నాడు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చాన, శుద్ధి నిర్వహించనున్నారు.

అనంతరం ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు. బహ్మోత్సవాల కారణంగా నవంబరు 11న, నవంబరు 17 నుంచి 25వ తేదీ వరకు అన్ని ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది.

## కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం పై కాంగ్రెస్ విమర్శ!

- ధర్మవరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 9:** బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ చేయలేదని గతం లో దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పోలవరం కోసం ఎంతో కృషి చేస్తే ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం దాని మిగతా పనులు చూడలేదని టీడీపీ బీజేపీ కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి విషయం ఏం చేసారని. ధర్మవరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్ ఆదివారం తమ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఒక సమావేశం లో బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగేతర శక్తి గా మారుతొందని విమర్శించారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం చేసిన మలకాపురం గ్రామస్తులు



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 9:** తమ సోదరుడు దివంగత మొండి మద్దిలేటి జ్ఞాపకార్థం ధర్మవరం మండలం మాలకాపురం గ్రామస్తులు ఆదివారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ సందర్బంగా హైదరాబాద్ కు చెందిన మద్దిలేటి సోదరుడు ఎమ్. ప్రకాష్ మాట్లాడుతూ మద్దిలేటి అనంతపురం కలెక్టర్ ఆఫీస్ లో ప్రజలకు అర్జీలు రాసి ఇచ్చేవాడని మంచి పేరున్న వ్యక్తి గా అందరి మన్ననలు అందుకున్న ఎమ్. మద్దిలేటి కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో తల్లి మొండి పెద్దక్క, సోదరుడు ప్రకాష్, ఎమ్. ఫక్కీరప్ప, నరసమ్మ, నవీన్, చిన్న, నరసింహులు, పెద్దక్క, మహేశ్వరి, ఎమ్. నరసింహులు తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ కు వైసీపీ నేతలసైతం అభినందనలు

- విలీనం పై హర్షం వ్యక్తం చేసిన వైసీపీ నేత పట్టాభి
- పెద్ద ఎత్తున హాజరై వేగుళ్ళ ను సన్మానించిన కౌన్సిలర్ లు





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 09:** మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం జిల్లా కేంద్రంగా గల తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేసేందుకు విశేష కృషి చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పై అభినందనల వర్షం కురుస్తోంది. మండపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వేగుళ్ళ పట్టాభిరామయ్య చౌదరి ఎమ్మెల్యే వేగుళ్ళ నివాసానికి వెళ్ళి ఆయనకు అభినందనలు తెలిపారు. కేవలం వేగుళ్ళ కృషి తోనే ఇది సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం చిరస్థాయిగా నిలిచిపోతుందని పట్టాభి పేర్కొన్నారు. అలాగే పలు వార్డుల కౌన్సిలర్ లు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే వేగుళ్లకు అభినందనలు తెలిపారు. పూల దండలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. 2 లక్షల మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, పలు వార్డుల కౌన్సిలర్ లు, వైసీపీ నేతలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంట చర్చిలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వ విప్ కాలవ భూమి పూజ







**అంకుశం న్యూస్ రాయదుర్గం నవంబర్ 9:** వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోని 11వ వార్డులో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తనపై విశ్వాసంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతాభివృద్ధికి తనకు అవకాశం కల్పించారన్నారు. ఆయన ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నానన్నారు. ప్రజల అభిమతానికి, మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళతానన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చి సహకరించాలన్నారు. ఇతర ప్రాంతాలకు ఏ విధంగాను తీసుకొని విధంగా వెనకబడ్డ రాయదుర్గం అభివృద్ధి చెందాలన్నది తన అభిమతమన్నారు. ప్రభుత్వాన్నీ విపరీతమైన ఆర్థిక సమస్యలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయన్నారు. ఒకటో తేదీ వస్తోందంటే రాష్ట్ర ఆర్థిక మంత్రికి నిద్ర రావడం కష్టమవుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కూడా అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. 2014 బి19 లో ప్రారంభించి తర్వాత వైకాపా ప్రభుత్వంలో నిరాదరణ, నిర్లక్ష్యానికి గురైన అనేక పనులను తిరిగి పునః ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపుకు నిర్దేశించిన ప్రాజెక్టును కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలిసి ఇటీవల ప్రారంభించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మురడి, నేమకల్లు ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు పశుపతి నాథ స్వామి ఆలయం, దశభుజ గణపతి ఆలయం, శివాలయం ఇతరాత్ర చారిత్రక క్షేత్రాల అభివృద్ధి పరుస్తున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వంపై ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై నమ్మకం, విశ్వాసంతో పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారన్నారు. రాయదుర్గంలో రూ.వెయ్యి కోట్ల వ్యయంతో రెండు స్టీలు పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. త్వరలో వీటిని ప్రారంభించే అవకాశం ఉందన్నారు. అలాగే భారీ టెక్స్ టైల్ పరిశ్రమ తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలియజేశారు. ఐదేళ్లలో కనీసం 5,000 మంది యువతి యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది తన లక్ష్యమని కాలవ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పద్మశాలి డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, యాల్పుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను కాపాడుకోవడమే లక్ష్యం..!





**అంకుశం న్యూస్ రాప్తాడు నవంబర్ 9:** కూటమి ప్రభుత్వం మెడలు వంచి ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడుకునేందుకు వైఎస్ఆర్సిపి చేస్తున్న పోరాటానికి ప్రజలంతా కలిసి రావాలని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఓబులేష్, ఎంఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నల రవికుమార్ మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన రాప్తాడులో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించేందుకు ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసేందుకు రాష్ట్రంలో 17 నూతన మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారని వాటి నిర్మాణాలకు స్వీకారం చుట్టారని తెలిపారు. వాటిలో ఐదు మెడికల్ కాలేజీలు దాదాపుగా పూర్తయ్యాయని వాటిలో తరగతులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. ఈ మెడికల్ కాలేజీ లన్ని పూర్తయితే రాష్ట్రంలోనే వేలాదిమంది నిరుపేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని తెలిపారు. లక్షలాదిమందికి ఉచితంగా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అయితే దురదృష్టవశాత్తు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అప్పటి నుంచి ప్రభుత్వం మెడికల్ కాలేజీ ల నిర్మాణాన్ని పి పి పి పేరుతో ప్రవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులకు అతి తక్కువ ధరకు మెడికల్ కాలేజీ లను కట్టబెట్టడం వెనుక ఉన్న మతాల భేమిటో ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే పేద బిడ్డలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు.

## కాకినాడలో JCOM బిజినెస్ ఎక్స్‌పోను ప్రారంభించిన ఎంపీ ఉదయ్


- పారిశ్రామిక అభివృద్ధి హబ్‌గా తీర్చి దిద్దుతా..



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 09:** కాకినాడ నగరంలోని మెయిన్ రోడ్, SRMT ఫంక్షన్ హాల్‌లో మూడు రోజులపాటు జరగనున్న »JCOM బిజినెస్ ఎక్స్‌పో' ను కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్(టీ టైం ఉదయ్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. పరిశ్రమలు, టెక్నాలజీ, ఫుడ్ ప్రోడక్ట్స్, స్టార్టప్‌లు, హ్యాండీక్రాఫ్ట్స్, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు వంటి విభాగాలకు చెందిన వ్యాపార సంస్థలు పలు సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. ఎంపీ మాట్లాడుతూ...కాకినాడ వ్యాపార కేంద్రంగా, పారిశ్రామిక అభివృద్ధి హబ్‌గా ఎదగడానికి ఇలాంటి ఎక్స్‌పోలు ఎంతో దోహదం చేస్తాయి. చిన్నతరహా వ్యాపారులు, యువ పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రజల ముందుకు తీసుకురావడానికి, కొత్త అవకాశాలను కనుగొనడానికి ఇది మంచి వేదిక” అన్నారు. అలాగే ఆయన వ్యాపార వేత్తలకు ప్రోత్సాహకంగా మాట్లడతూ....స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించే దిశగా ప్రభుత్వం, అలాగే మేము ప్రజాప్రతినిధులుగా ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాము. కాకినాడ ప్రజలకు ఇలాంటి బిజినెస్ ఎక్స్‌పోలు ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు దోహదం చేస్తాయి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జె-కాం సంస్థ నిర్వాహకులు, స్థానిక వ్యాపారవేత్తలు, యువ పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తూరు తాడేపల్లిలో ఘనంగా కార్తీకమాస పూజలు

- 365 శివ లింగాలతో గంగా పార్వతి సమేత శివునికి వైభవంగా అభిషేకాలు





**అంకుశం ప్రతినిధి విజయవాడ నవంబర్ 9:** కార్తీకమాసాన్ని పురష్కరించుకుని విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఈడా వేదాద్రి ఇంజజనీర్స్ (ఈవీఈ) సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన కార్యక్రమం జరిగింది. తాడేపల్లిలో పోలవరం కుడి ప్రధాన కాల్వ పక్కనే ఉన్న మామిడి తోటలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలకు కుల మతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి తోటలో వేద పండితులు, వైఖానస ఆగమ ప్రవర జ్యోతిష్యపరాసర శ్రీమాన్ పెద్దపూడి రఘురామాచార్యులు పర్యవేక్షణలో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఈవీఈ సంస్థ చైర్మన్ ఈడా వేదాద్రి దంపతులు శివలింగానికి పాలాభిషేకం చేసి పూజలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 365 శివ లింగాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరంశ్రీ భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని వైభవనోపేతంగా నిర్వహించారు నీరాజన మంత్ర పుష్పమహదాశీర్వచన కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు 365 శివ లింగాలకు పూజలో 60కిపైగా దంపతులు పాల్గొని వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా పండితులు కార్తీకమాసంలో ఆచరించాల్సిన విధానాలు, పూజలు, వ్రతాల గురించి భక్తులకు వివరించారు. అనంతరం మామిడితోటలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తాడేపల్లి సర్పంచ్ ఉయ్యూరు గోపాలరావు, సహకార సంఘం అధ్యక్షుడు ధూళిపాళ్ల రమేష్, గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈడా రామకృష్ణ, ఆర్ఎస్ ఎస్ సేవా భారతి ఇన్‌చార్జి అంకెం మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుపాటి



**కనిగిరి నవంబర్ 9 అంకుశం న్యూస్** :ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం లోని ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం, పర్యాటక క్షేత్రం భైరవకోనలో ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, పామూరు రెండవ ఎంపిటిసి సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకు పాటి వెంకటేష్ భైరవేశ్వర స్వామి, త్రిముఖ దుర్గాదేవి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ఆకు పాటి వెంకటేష్, మరియు మిత్ర బృందానికి పట్టు వస్త్రం, పూలమాలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన రాయుడు, గుత్తి మహేష్, బండి కిరణ్,అరియారం ఏడుకొండలు, గోసుల సురేంద్ర, మన్నేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి పాతవూరు శివ స్వాములు భిక్షాటన



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 9:** ఆ నాడు శివుడు పార్వతి దేవి దగ్గరికి వెళ్లి అమ్మ బిక్షాందేహి మాత అంటూ భిక్షాటన చేశాడో అదే రీతిలో అనపర్తి మండలం అనపర్తి పాత ఊరు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శివమాలలు వేసుకున్న స్వామిలందరూ ఆదివారం అనపర్తి గ్రామ పురవీధులలో ప్రతి ఇంటింటికి వెళ్లి అమ్మ భిక్షాందేహి మాత అంటూ శివ స్వాములు బిక్షాటన చేశారు.

## గౌతంరెడ్డి కారు దహనం పిరికిపంద చర్య!



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 9:** వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు గౌతంరెడ్డి కారు దహనం చేయడం పిరికి పంద చర్య అని వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అమీర్ బాషా ఖండించారు. ఆదివారం ధర్మవరంలో విలేకర్లతో మాట్లాడుతూ.. గౌతం రెడ్డి ఇంటి దగ్గర షెడ్డులో ఉన్న కారును పెట్రోల్ పోసి, తగలబెట్టడం శాంతిభద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని చెప్పారు. ఉద్యమాలలో రాటుదేలిన గౌతంరెడ్డి ఇలాంటి ఉడత ఊపులకు, తాటాకు చప్పుళ్ళకు భయపడే బాపతుకాదని ఈ ప్రభుత్వం తెలుసుకుంటే మంచిదిన్నారు. అయినా పోలీసులు ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు.

## పుట్టపర్తిలో 10న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, నవంబర్09:** ఈ నెల 10న సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా '»meekosam.ap.gov.in” లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ ను పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్



**అంకుశం ప్రతినిధినంద్యాల : (9 నవంబర్:**నంద్యాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని 'మైనారిటీ సంక్షేమ దినోత్సవం - 2025' మరియు 'జాతీయ విద్యా దినోత్సవం' వేడుకలను 11 వ తేదీ ఉదయం 10 గంటలకు నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీమతి సబీహా పర్వీన్ కలిసి నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ ను పరిశీలించడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం మరియు దేశంలో విద్యా సంస్కరణలకు భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటారని కావున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరవుతున్నారని తెలిపారు . అలాగే నంద్యాల జిల్లాలోని మైనారిటీ వర్గాల ప్రజలు, విద్యావేత్తలు మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మరియు నంద్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీమతి సబీహా పర్వీన్ కోరారు. ఈ కార్యక్రమంలో అస్మద్దీన్ , అంజద్ భాషా సిద్ధికి , మహమ్మద్ , బాగే తదితరులు పాల్గొన్నారు

## కార్తీకమాస వన సమారాధనలో పాల్గొన్న యువనాయకుడు మనోజ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 09:** అనపర్తి మండలం పొలమూరు DNR గ్రౌండ్ లో శ్రీ ద్వారంపూడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్తీకమాస వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, పొలమూరు గ్రామ NDA నాయకులు కార్యకర్తలు.